GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్ కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.
వివరాలకు కోసం: 8919710365, 7382990365, 8498972434 కాల్/మెసేజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 346 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 25.06.2025 | పేజీలు : 3

## ద్రోహులెవరో.. దొంగలెవరో....

# అసెంబ్లీలో తేలుద్దాం

## రైతు నేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



- గత ప్రభుత్వం, కేసీఆర్‌పై మండిపాటు
- రైతుభరోసాను విజయవంతం

**టి మీడియా.జూన్ 24 ,హైదరాబాద్‌బ్యూరో:** రైతుభరోసాను విజయవంతంగా పూర్తి చేశామని, 70లక్షల మంది రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ.9వేల కోట్లు వేశామన్నారు. రైతుల ఆశీర్వాదం వల్లనే తాను చిన్న వయసులోనే సీఎం అయ్యానని చెప్పారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్సార్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని గుర్తు చేశారు. రైతుల అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం ఇవాల్టితో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేల కోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా హైదరాబాద్?లోని సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు : మా ప్రజా ప్రభుత్వంలో మా మొదటి ప్రాధాన్యం రైతులేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్నదాతల తరువాత మహిళలు, యువత మా ప్రాధాన్యమని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని అన్నారు. 25 లక్షల మందికిపైగా అన్నదాతలకు రుణమాఫీ చేశామని, గత సీఎం కేసీఆర్ వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారని, మా ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పామని గుర్తు చేశారు. అంతేకాకుండా 48 గంట్లలో నగదు జమ చేశామని అన్నారు.దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రం తెలంగాణ అని గర్వంగా చెప్పుకొంటున్నామని, వ్యవసాయం అంటే అన్నదాతను రాజును చేయడమని పేర్కొన్నారు. మాజీ సీఎం రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారని ఆరోపించారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం కూలడం కూడా జరిగిపోయిందని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారని నిలదీశారు. కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారని ఆరోపించారు. కానీ, మేము అధికారంలోకి వచ్చిన తరువాత 60,000 జాబ్స్ ఇచ్చామని అన్నారు. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని వెల్లడించారు.కేసీఆర్ కుటుంబం రూ.వేల కోట్ల దోపిడీకి పాల్పడింది : కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ పూర్తి చేయలేదని విమర్శించారు. కాళేశ్వరం కట్టిన మూడేళ్లకే కూలేశ్వరమైందని, రూ.లక్ష కోట్లు గంగలో కొట్టుకుపోయాయాయని, కాళేశ్వరం గోదావరిలో కొట్టుకుపోవడానికి కారణం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం రూ.వేల కోట్ల దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. నాణ్యత, ప్రణాళిక లోపం వల్ల మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల కూలాయని, ప్రాజెక్టులు కూలినందుకు చిన్న కాళేశ్వరంలో కేసీఆర్‌ను ఉరితీసినా తప్పులేదని రైతులంటున్నారని అన్నారు.తెలంగాణ వాటాను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టారు : బనకచర్ల ద్వారా ఏపీ సీఎం చంద్రబాబుకు నీళ్లు ఇస్తున్నామని ఆరోపిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా? అని ప్రశ్నించారు. అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలని కోరారు. తెలంగాణ ద్రోహులెవరో గోదావరి జలాల దొంగలెవరో అసెంబ్లీలో తేలుద్దామని వెల్లడించారు. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ బాధ్యత శ్రీధర్‌బాబు తీసుకుంటారని, ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దామని తెలిపారు.శాశ్వతంగా తెలంగాణకు మరణశాసనం రాసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. తెలంగాణ రైతులకు మరణశాసనం రాసింది కేసీఆర్ కాదా అని విమర్శించారు. చేసిన తప్పులు కప్పిపుచ్చుకుని ముఖం చెల్లక ఫాంహౌస్‌లో ఉన్నారని, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పామని ఎద్దేవా చేశారు. గోదావరి జలాల సెంటిమెంట్‌తో మంటలు పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. బనకచర్లపై ప్రణాళికలు రచించినప్పుడే కేంద్రానికి ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి : కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని, మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. వెయ్యి




మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నామని, మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నామని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టామని, శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించామని తెలిపారు. 1000 బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అద్దెకు ఇచ్చేలా చర్యలు చేపట్టామని, 8,000 ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టామని, పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించామని, పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు.

---

- కాల్పుల విరమణ
- ఇరాన్, ఇజ్రాయెల్ ప్రకటన

# ముగిసిన యుద్ధం

**టి మీడియా.జూన్ 24 ఢిల్లీ బ్యూరో :** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య 11రోజుల యుద్ధం ముగిసింది. మంగళవారం తెల్లవారుజాము నుంచి యుద్ధవిరమణకు ఇరాన్-ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించగా ఇరాన్ ధ్రువీకరించింది. ఈ మేరకు ఇరాన్ అధికారిక ఛానల్ ప్రకటించింది. మరోవైపు ఇజ్రాయెల్ సైతం ట్రంప్? కాల్పుల విరమణ ప్రకటనను



ఆమోదించింది. ఈ మేరకు ఇజ్రాయెల్? ప్రధానమంత్రి బెంజిమన్ నెతాన్యాహూ ప్రకటించారు.ఇరాన్ కాలమానం ప్రకారం ఉదయం ఏడున్నర గంటలకు యుద్ధ విరమణ అమల్లోకి వచ్చినట్లు అధికారిక ఛానల్? వెల్లడించింది. గ్రాఫిక్స్‌తో కథనం ప్రసారం చేసింది. యుద్ధ విరమణపై ఇరాన్ ప్రకటన తర్వాత ఇజ్రాయెల్ కూడా ధ్రువీకరించింది. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిందని సామాజిక మాధ్యమం ట్రూత్ ద్వారా ప్రకటించారు. దయచేసి దాన్ని ఎవరూ ఉల్లంఘించవద్దని సూచించారఇరాన్? ప్రకటించిన కొద్ది గంటల ముందు ఇరు దేశాలు మధ్య కాల్పుల ఒప్పందం కుదిరినట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ ప్రక్రియ ఎలా జరగనుందనే విషయాలను కూడా వివరించారు. 'ఇప్పటి నుంచి దాదాపు ఆరు గంటల తర్వాత ఇరాన్-ఇజ్రాయెల్ పరస్పరం తుది విడత దాడులు పూర్తి చేసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. అమెరికా కాలమాన ప్రకారం మొదటి దశలో ఇరాన్ 6 గంటల్లో తన సైనిక చర్యను ఆపుతుంది. 12 గంటల పాటు యుద్ధాన్ని నిలిపేస్తుంది. రెండో దశలో 12 గంటల అనంతరం ఇజ్రాయెల్ కూడా యుద్ధాన్ని ఆపుతుంది. అలా 12 గంటలు ముగిసిన తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారిక ముగింపు లభిస్తుంది. ఈ ఒప్పందం అమల్లో ఉన్న వేళ పరస్పరం శాంతియుతంగా, గౌరవ ప్రదంగా వ్యవహరించాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. ఇక్కడి నుంచి 12 గంటల తర్వాత ఇజ్రాయెల్ కూడా దీన్ని పాటించాల్సి ఉంటుంది.ఈ కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత ఇరాన్ విదేశాంగ మంత్రి చేసిన ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తామూ ఆపేస్తామని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత కాసేపటికే టెల్అవీవ్‌పై టెహ్రాన్ సైనిక కార్య కలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా మరో పోస్ట్?లో పేర్కొన్నారు. కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు. ఖతార్‌లోని అమెరికా మిలిటరీ బేస్‌పై ఇరాన్ పరిమిత సంఖ్యలో క్షిపణులతో దాడులు చేసిన తర్వాత యుద్ధవిరమణపై ట్రంప్ ప్రకటన చేశారు. తమ దేశంలోని 3అణు కేంద్రాలపై అగ్రరాజ్యం 14 బంకర్ బ్లస్టర్ బాంబులతో చేసిన దాడులకు ప్రతీకారంగా టెహ్రాన్ క్షిపణులతో దాడులు చేసింది. అదేసమయంలో ఇజ్రాయెల్‌పై కూడా దాడులు కొనసాగించింది.


---

# ప్రియురాలి మొగుడినే కాదు

## సొంత భార్యను సైతం

## తేజేశ్వర్ మర్డర్ కేసులో సంచలన విషయాలు

**టీ మీడియా, జూన్ 24, గద్వాల :** జిల్లా సర్వేయర్ తేజేశ్వర్ మర్డర్ కేసులో విచారణలో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు షేక్ చేస్తున్నాయి. ఒక్క తేజేశ్వర్‌ను మాత్రమే కాదు, కట్టుకున్న భార్యను సైతం హత్య చేయాలని ప్లాన్ వేశాడు కీలక సూత్రధారి తిరుమలరావు. అనివార్య కారణాలతో వెనక్కి తగ్గి ఐశ్వర్యతో శారీరక సంబంధం కొనసాగించేందుకు తేజేశ్వర్‌ను అడ్డు తొలగించుకోవాలని మరో ప్లాన్ చేశాడు. అంతేకాదు ఆ పని పూర్తయితే కొన్నాళ్ళు ఎంజాయ్ చేసేందుకు లధక్ ట్రిప్ సైతం స్కెచ్ వేసుకున్నారు తిరుమల రావు, ఐశ్వర్య.తేజేశ్వర్ ప్రతి మూమెంట్‌ను ట్రాక్ చేయడానికి బైక్ కీలో జీపీఎస్ అమర్చింది ఐశ్వర్య. ఎక్కడెక్కడ తిరుగుతున్నాడు.. ఎక్కడయితే హత్య సులభం అవుతుందని కదలికలు ట్రాక్ చేశారు. హత్య ప్లాన్ చేసినప్పటి నుండి తిరుమలరావుతో ప్రతి అంశం షేర్ చేసింది ఐశ్వర్య. అయితే జీపీఎస్ ప్లాన్ వర్కవుట్ కాలేదు. దీంతో సర్వే పేరుతో తేజేశ్వర్‌ను కారులో ఎక్కించుకుని నిర్మానుష్య ప్రాంతంలో చంపాలని పథకం రచించారు. సుఫారీ మర్డర్ ప్లాన్ కుదిరినప్పటి నుండి పలు మార్లు గద్వాల్‌లో తేజేశ్వర్ పై నిఘా పెట్టి రెక్కి నిర్వహించారు నిందితులు.ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారం జూన్ 17 వ తేదీన ఉదయం గద్వాల్ లో తేజేశ్వర్ ను కారు లో ఎక్కించుకున్నారు నిందితులు. కారు గద్వాల్ జిల్లా కేంద్రం దాటగానే ముందు సీటులో కూర్చున్న తేజేశ్వర్‌ను వెనక నుండి దాడి చేశారు పరశురామ్, రాజు. ఒకరు గట్టిగా పట్టుకోగా మరొకరు తేజేశ్వర్ గొంతు కోశారు. అదే సమయంలో డ్రైవింగ్ చేస్తున్న నగేష్ సైతం తేజేశ్వర్‌ను కత్తితో పొడిచాడు.గద్వాల్ నుండి డెడ్ బాడీని తిరుమలరావుకు చూపించడానికి కర్నూల్‌కు తీసుకెళ్లారు. మర్డర్ కన్ఫర్మ్ చేసుకున్న తిరుమల రావు నిందితులకు రెండు లక్షల పైచిలుకు డబ్బులను మూట చెప్పేవాడు. ఇదిలా ఉంటే బయటికి పని మీద వెళ్లిన తేజేశ్వర్ రాకపోవడంతో జూన్18వ తేదీన అన్న తేజవర్ధన్ గద్వాల్ టౌన్ లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఎంక్వయిరీ ప్రారంభించారు. ఐశ్వర్యను కూడా విచారణ చేశారు. తనకేం సంబంధం లేనట్లు.. తెలియనట్లు అమాయకంగా నటించింది ఐశ్వర్య.. పోలీసులు మిస్సింగ్ కేసు అంశాన్ని చూస్తున్నారని తిరుమల రావుకు సమాచారం అందించింది. అయితే మనమీద ఎవరికీ అనుమానం రాలేదని తిరుమలరావుకు తెలిపింది ఐశ్వర్య.ముందుస్తు ప్రణాళిక ప్రకారమే తేజేశ్వర్ హత్య జరిగింది. ఐశ్వర్యతో శారీరక సంబంధం




నేపథ్యంలో ఆమెనే రెండో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించు కున్నాడు. ఇదే అంశాన్ని కట్టుకున్న భార్యకు సైతం చెప్పాడు. గొడవ జరగడంతో వెనక్కి తగ్గాడు. అయితే ఐశ్వర్యతో జీవితం పంచుకోవాలన్న ఆశతో మొదట భార్యను.. ఆతర్వాత తేజేశ్వర్ హత్యకు ప్లాన్ చేశాడు. కుటుంబ సభ్యులు, బంధువులు వద్ద చెడ్డ పేరు వస్తుందన్న భావనతో ఆలోచనను విరమించుకున్నాడు. ఐశ్వర్యతో వివాహేతర సంబంధం కొనసాగించేందుకు తేజేశ్వర్‌ను హత్య చేయాలని డిసైడ్ అయ్యాడు. తన కారు డ్రైవర్ తోపాటు కర్నూల్‌కు చెందిన మరో ఇద్దరితో బేరం కుదుర్చుకుని హత్యచేయించాడు. ఇక తేజేశ్వర్ హత్య తర్వాత ముందస్తు ప్రణాళిక ప్రకారం కొన్నాళ్ళు లధక్ వెళ్ళి ఎంజాయ్ చేయాలని డిసైడ్ అయ్యారు ఐశ్వర్య, తిరుమల రావు. డెడ్ బాడీ లేకుండా చేస్తే కేసు మిస్సింగ్ కేసు గానే ఉంటుంది. తమ బంధానికి ఎవరు అడ్డు ఉండరని తిరుమలరావు, ఐశ్వర్య భావించారు. అయితే తేజేశ్వర్ డెడ్ బాడీ దొరకడంతో పోలీసులు విచారణ వేగవంతం చేసి ఐశ్వర్య తోపాటు ఆమె తల్లి సుజాతను అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలియడంతో తిరుమలరావు కర్నూల్ నుంచి హైదరాబాద్ కు వెళ్లి అక్కడి నుంచి అదృశ్యమయ్యాడు. ఈ మొత్తం వ్యవహారం లో తిరుమల రావు దొరికితే మరిన్ని విషయాలు బయటికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాలుగు బృందాలుగా తిరుమల రావు కోసం పోలీసులు గాలిస్తున్నారు.

---

2 సూదులు, 3 మాత్రలు 3లో..
తగ్గిన బంగారం ధర 2లో..

---

# తెలంగాణ అనుమానాలు నివృత్తి చేయాలి



- మలివిడత భూసమీకరణపై చర్చ
- 42 అంశాలకు కేబినెట్‌లో ఆమోదం
- సీఎంచంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం

**టి మీడియా.జూన్ 24 ,అమరావతి బ్యూరో :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ భేటీ జరిగింది. ఈ సందర్భంగా 42 అంశాలకు ఆమోదం తెలిపారు. అజెండా అంశాల అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. రాజధాని అమరావతిలో చేపడుతున్న మలివిడత భూ సమీకరణ పై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. తొలి విడత భూ సమీకరణకు వర్తించిన నిబంధనలే మలివిడత భూ సమీకరణకు వర్తింప చేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలు ఇన్‌చార్జ్ మంత్రి నేతృత్వంలో జిల్లా స్థాయిలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఏడాదిలోగా అన్ని రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి తేల్చి చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు ఉంటే ఎన్నిసార్లైనా తనతో మాట్లాడొచ్చు అని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యల సాకుతో సమస్య దాటవేత ధోరణి సరికాదన్నారు. రెవెన్యూ సమస్యలపై తాను తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు.కూటమి ఏడాది విజయాలు ఎమ్మెల్యేలు జూలై 1నుంచి ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ప్రతీ నియోజవర్గ కేంద్రంతో పాటు మండలంలో అన్న కాంటీన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాంటీన్ల నిర్వహణ, పర్యవేక్షణ, విరాళాలకు ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.



### అనుమానాలు నివృత్తి చేయాలని ఆదేశం

పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అన్ని అనుమానాలు నివృత్తి చేయాలని మంత్రులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కేబినెట్? భేటీ అనంతరం మంత్రులతో మాట్లాడుతూ పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ద్వారా వరద జలాల్ని మాత్రమే వాడుకుంటున్నామన్న ఆయన దీనిపై తెలంగాణకు ఎటువంటి నష్టమూ లేదని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో 42 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.అజెండా అంశాల అనంతరం రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా మనం అభ్యంతరం చెప్పలేదని అన్నారు. పోలవరం - బనకచర్లపై నేతలంతా మాట్లాడాలని సీఎం సూచించారు. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెప్తున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు.

### కేంద్రం జోక్యం కూడా అవసరం

పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు అవసరమైతే కేంద్రం జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం కోరదామని అన్నారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని సీఎం దిశ నిర్ధేశం చేసారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు ను ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమం అని చంద్రబాబు వెల్లడించారు.వాణిజ్య పంటలని కొనుగోలు చేసింది కూడా మన రాష్ట్రమేనని సీఎం ప్రస్తావించారు. ప్రజలకు ఈ విషయం మాత్రం చెప్పుకోలేక పోతున్నామని తెలిపారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. టెంపుల్ టూరిజంతో పాటు రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ సక్సెస్?పై సీఎం ప్రసంశించారు. ఈ తరహా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు తెలిపారు.

# బీటెక్ సహా అన్ని కోర్సులకూ పాత ఫీజులే

- వెలువడనున్న ఎప్‌సెట్ ప్రవేశాల షెడ్యూల్
- కసరత్తు చేస్తున్న ఉన్నత విద్యా మండలి

**టి మీడియా.జూన్ 24 ,హైదరాబాద్‌బ్యూరో:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరం (2025–26)లో ఇంజినీరింగ్‌తో పాటు అన్ని ఉన్నత విద్యా కోర్సులకు గతంలో ఉన్న ఫీజులే అమలు కానున్నాయి. ఎప్‌సెట్ సహా లాసెట్, ఎడ్‌సెట్, పీజీఈసెట్, ఐసెట్, పీఈసెట్‌ల కౌన్సెలింగ్ గత ఏడాది ఫీజులతోనే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. దీన్నిబట్టి బీటెక్, బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం, బీఈడీ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, బీపీఎడ్, డీపీఎడ్ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు పాత ఫీజులే వర్తించనున్నాయని రాష్ట్ర ఉన్నత విద్యామండలి వర్గాల నుంచి వస్తున్న సమాచారం.



**ఫీజుల విధానంపై అధ్యయనం**
ఇంజినీరింగ్‌లో ఫీజులు భారీగా పెరుగుతుండటంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేయడం, ఫీజులు ఖరారు చేసే ముందు అన్ని కోణాల్లో అధ్యయనం చేయాలని ఇదివరకు ఆదేశించిన విషయం తెలిసిందే. అందుకు ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించి, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఫీజుల విధానంపైనా అధ్యయనం చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ వ్యవహారం ఇప్పట్లో తేలే అవకాశం లేకపోవడంతో అడ్మిషన్ల కోసం జరిగే కౌన్సెలింగ్ ఆలస్యం కాకుండా పాత ఫీజుల ప్రకారమే (ఇంజినీరింగ్‌లో గరిష్ఠ ఫీజు రూ.1.65 లక్షలు) మొదటగా ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించాలని ఉన్నత విద్యామండలి అధికారులు భావిస్తున్నారు. ఆ ప్రకారం షెడ్యూల్‌ను మంగళవారం లేదా బుధవారం (జూన్ 25) ఖరారు చేసి విడుదల చేసేందుకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రయత్నాలు చేస్తోంది. అలాగే పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసిన వారు, ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్, బీఫార్మసీ రెండో ఏడాది కోర్సుల్లో చేరేందుకు అవకాశం ఉంది. ఆ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఈ నెల 25వ తేదీలోపు మొదటి ఫేజ్? సీట్లు కేటాయిస్తారు. వారు ద్వితీయ సంవత్సరంలో అడ్మిషన్లు పొందుతున్నందున ఆ విద్యార్థులకు కూడా నిబంధనల ప్రకారం పాత ఫీజులే వర్తించనున్నాయి.

**స్పష్టత కరవే**
ప్రస్తుతానికి అన్ని కోర్సులకూ పాత ఫీజులతోనే కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఉన్నత విద్యామండలి అధికారులు చెబుతున్నా, విద్యా సంవత్సరం మధ్యలో కొత్త ఫీజు విధానం అమలు చేసే అవకాశం ఏమైనా ఉందా? లేదా? అనే విషయంపై మాత్రం ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు. ఈ ఏడాదికి ఫీజులు పెంచేది లేదని ప్రకటిస్తే ఇంజినీరింగ్? కళాశాలల యాజమాన్యాలు న్యాయస్థానానికి వెళ్లే అవకాశం ఉందని విద్యాశాఖ భావిస్తున్నట్లు సమాచారం. గతంలో మాదిరిగానే ప్రభుత్వం జారీ చేసే జీవో ప్రకారం ఫీజులుంటాయని, ప్రస్తుతానికి పాత ఫీజులే వర్తిస్తాయనే నిబంధన విధించే అవకాశమే ఇప్పటివరకు ఉన్నట్లు తెలుస్తోంది.

# తగ్గిన బంగారం ధర

**టి మీడియా.జూన్ 24 ఢిల్లీ బ్యూరో :**
దేశంలో బంగారం ధర పెరిగింది. సోమవారం 10 గ్రాముల? బంగారం ధర రూ.1,02,120 ఉండగా, మంగళవారం నాటికి రూ.1,01,180కు చేరుకుంది. సోమవారం కిలో వెండి ధర రూ.1,10,198 ఉండగా, మంగళవారం నాటికి రూ.637 తగ్గి రూ.1,09,561కు చేరుకుంది. హైదరాబాద్?లో పది గ్రాముల? బంగారం ధర రూ.1,01,180గా ఉంది. కిలో వెండి ధర రూ.1,09,561గా ఉంది. విజయవాడలో పది గ్రాముల పసిడి ధర రూ.1,01,180గా ఉంది. కిలో వెండి ధర రూ.1,09,561గా ఉంది.




Gold Price In Visakhapatnam June 24th 2025 : విశాఖపట్నంలో 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,01,180గా ఉంది. కిలో వెండి ధర రూ.1,09,561గా ఉంది. ప్రొద్దుటూరులో 10 గ్రాముల పసిడి ధర రూ.1,01,180గా ఉంది. కిలో వెండి ధర రూ.1,09,561గా ఉంది. గమనిక? : పైన పేర్కొన్న ధరలు ఉదయం మార్కెట్? ప్రారంభంలో ఉన్నవి మాత్రమే. ఈ గోల్డ్?, సిల్వర్? రేట్లు మారుతూ ఉంటాయి. గమనించగలరు.

**స్పాట్ గోల్డ్ ధర**
అంతర్జాతీయ మార్కెట్?లో గోల్డ్, సిల్వర్ రేట్లు తగ్గాయి. సోమవారం ఔన్స్ గోల్డ్ ధర 3,364 డాలర్లు ఉండగా, మంగళవారం నాటికి 12 డాలర్లు తగ్గి 3,352 డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం ఔన్స్? సిల్వర్? ధర 36.15 డాలర్లుగా ఉంది.

**స్టాక్ మార్కెట్ న్యూస్**
మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ప్రారంభమయ్యాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన దేశీయ మార్కెట్లకు ఊరటనిచ్చింది.
ఎర్లీ ట్రేడింగ్?లో స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్? 930 పాయింట్ల లాభంతో 82,827.49 వద్ద కొనసాగుతోంది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 278 పాయింట్ల లాభంతో 25,250.85 వద్ద ట్రేడవుతోంది.

**రూపాయి విలువ**
మంగళవారం రూపాయి విలువ 68 పైసలు పెరిగింది. ప్రస్తుతం అమెరికన్ డాలర్?తో పోల్చితే రూపాయి మారకం విలువ రూ.86.10 గా ఉంది.

**పెట్రోల్, డీజిల్ ధరలు**
తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో పెట్రోల్?, డీజిల్? ధరలు స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్?లో లీటర్ పెట్రోల్? ధర రూ.107.45గా ఉంది. డీజిల్? ధర రూ.95.63గా ఉంది. విశాఖపట్నం?లో లీటర్ పెట్రోల్? ధర రూ.108.27గా ఉంది. డీజిల్? ధర రూ.96.16గా ఉంది. దిల్లీలో లీటర్? పెట్రోల్? ధర రూ.94.76గా ఉంటే, డీజిల్? ధర రూ.87.66గా ఉంది.




# కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు

- ఒక్క కార్డు పంపిణీ చేయని ప్రభుత్వం బి.ఆర్.ఎస్
- కాంగ్రెస్ సర్కారు పేదల పక్షపాతి
- ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు

**టి మీడియా,జూన్ 24,పెద్దపల్లి బ్యూరో:**
జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్.కే గార్డెన్స్ లో పెద్దపల్లి మండలం మరియు పట్టణానికి సంబంధించిన 480 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను స్థానిక తహసీల్దార్ మరియు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమంతో పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. సంక్షేమం విషయంలో ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. అలాగే పది ఏండ్లు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తోందని అన్నారు. రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యంపై చాలా పేద కుటుంబాలు ఆధారపడి ఉంటాయని వారికి తీవ్ర అన్యాయం చేసిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు. రేవంతన్న సర్కార్ 5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచి పేద ప్రజల వైద్యానికి తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మన నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మొహంలో చిరునవ్వు చూశామని తెలిపారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల బోనస్ ఘనియంగా జమ చేయడం మనకు గర్వకారణం అని అన్నారు.

**రాయితీ చెక్కులను పంపిణీ**
పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని గార్డెన్స్ లో పెద్దపల్లి జిల్లా సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు చేయుతగా ఆర్థిక పునరావాసం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీను ఏడుగురు మంది లబ్ధిదారులకు రూ.3,37,000/– విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, నూగుల్ల మల్లయ్య, సయ్యద్ మాసర్త్,బండారు రామూర్తి, అరె సంతోష్, కడర్ల శ్రీనివాస్, సింగల్ విండో చెర్మన్ నర్సింహా రెడ్డి, సంపత్, కట్కూరి సుధాకర్ రెడ్డి, ఏడల్లి శంకర్, కలబోయిన మహేందర్, అంజన్ రావు, బొడ్డుపల్లి శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, తూముల సుభాష్, గుజ్జుల కుమార్, పుదరి మహేందర్, కరెంగుల రమేష్, గన్నమనేని తిరుపతి రావు, అరుకటి సంతోష్, ముత్యల నరేష్, జెదల రాజు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**టీ మీడియా, జూన్ 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఇందిరాకాలనీ 5 వ వార్డుకు చెందిన పానుగంటి రామచంద్రయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. వనపర్తి పట్టణంలో ఇందిరా కాలనీ 5 వ వార్డుకు చెందిన పానుగంటి రామచంద్రయ్య మరణించడం జరిగింది. స్థానిక నాయకులు ఈరపోగు శ్రీనివాసులు, కే. శ్రీను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్స్ బి వెంకటేష్, రవి యాదవ్, కాంగ్రెస్ నాయకులు సోమ్నాథ్ నాయక్, గోర్ల అనిల్, ఈరపోగు అంజి, కార్తీక్, ఈశ్వర్ గౌడ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ వసిం, షేక్ బషీర్, మహమ్మద్ సమీర్ అందరూ కలిసి మరణించిన పానుగంటి రామచంద్రయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.



## నిరుపేదల ఆర్థిక చేయూత

- ముఖ్యమంత్రి సహాయనిధి
- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**టీ మీడియా, జూన్ 24, %-%మేడ్చల్:**
చింతల్ లోని ఎంఎల్ఏ కార్యాలయంలో రూ.10 లక్షల విలువైన 26 సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేత నిరుపేదలకు ఆర్థిక చేయూత నిచ్చేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సుమారు 10 లక్షల రూపాయల విలువగల 26 చెక్కులను లబ్ధిదారులకు ఇవాళ చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు, నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ "ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఆర్థిక చేయూతనిస్తూ అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేదను ఆదుకునేలా ప్రభుత్వం తరఫున ఈ సాయం ఎంతో అవసరమవుతుంది" అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, వీరంశెట్టి, లక్ష్మణ్, పాపులు గౌడ్, విఘ్నేష్, మనోజ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రియుడితో కలిసి కన్నతల్లిని చంపేసింది

- మృతురాలు చాకలి ఐలమ్మ మునిమనవరాలు

**టి మీడియా,జూన్ 24,హైదరాబాద్ బ్యూరో:**
హైదరాబాద్ నగరంలోని జీడిమెట్లలో దారుణం జరిగింది. 10వ తరగతి చదువుతున్న బాలిక ప్రియుడితో కలిసి కన్నతల్లిని చంపేసింది.. మానవ సంబంధాలను ప్రశ్నార్థకం చేసిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రేమ వ్యవహారం తెలిసి తల్లి మందలించిందన్న కోపంతో తన ప్రియుడు, అతని తమ్ముడుతో కలిసి కూతురు కన్నతల్లినే చంపేసింది..



జీడిమెట్లలోని ఎన్ఎల్బీ నగర్‌లో ఈ దారుణ ఘటన జరిగింది. 10వ తరగతి చదువుతున్న తేజశ్రీకి.. నల్లగొండకు చెందిన పగిల్ల శివ (19) అనే యువకుడితో 8 నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమకు దారి తీసుకుంది. డీజే ప్లేయర్ అయిన శివ %-% తేజశ్రీ ఫోన్లు, మెసేజ్‌లతో ప్రేమలో మునిగిపోయారు. అయితే.. వీరిద్దరి ప్రేమ వ్యవహారం తల్లికి తెలిసింది. ఈ వయసులో ఇది సరైన పద్ధతి కాదని%ూ% బాగా చదువుకోవాలని కూతురిని మందలించింది. తమ ప్రేమకు అడ్డుగా ఉన్న తల్లిని చంపేయాలని డిసైడ్ అయింది. ఈ విషయాన్ని ప్రియుడు శివకు చెప్పింది. ఇద్దరూ కలిసి హత్యకు స్కెచ్ వేశారు. అందుకు శివ తన తమ్ముడు పగిల్లా యశ్వంత్(18) సహాయం తీసుకున్నాడు. ఈ క్రమంలో శివ, యశ్వంత్ ఇంటికి రాగా.. తేజశ్రీ కలిసి ముగ్గురూ కలిసి ఒంటరిగా ఉన్న తల్లిని కిరాతకంగా చంపేసారు. స్థానికుల ఫిర్యాదుతో జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ముగ్గురు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నారు. అయితే.. ఐదు రోజుల క్రితం తేజశ్రీ ప్రియుడితో కలిసి ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది.. ఈ క్రమంలోనే.. మైనర్ బాలికతో పాటు ఇద్దరు అబ్బాయిలు నిన్న సాయంత్రం ఇంటికి వచ్చి చున్నీతో ఉరివేసి తలపై బాది అంజలిని హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. చంపిన చున్నీని నిందితుడు నడుముకి కట్టుకొని పోలీస్ స్టేషన్ కు వచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తేజశ్రీ తల్లి.. అంజలి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మునిమనవరాలు.. అంజలి తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఫోక్ సింగర్‌గా ఉన్నారు. తొర్రూరు దగ్గర ఇనుగుర్తి స్వగ్రామం. కూతురే తల్లిని ఇలా దారుణంగా చంపేయడంతో ఆ కళాబృందంలో సభ్యులంతా ఇప్పుడు షాక్‌లో ఉన్నారు.

**షాకింగ్ విషయాలు..**
అంజలి మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఐదు రోజుల క్రితం తేజశ్రీ ప్రియుడితో కలిసి ఇంట్లో నుంచి వెళ్ళిపోయిందని.. ఈ విషయం గురించి పోలీసులకి ఫిర్యాదు కూడా చేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సోమవారము సాయంత్రం ఐదు గంటల సమయంలో చిన్న కూతురు లేని సమయంలో పెద్ద కూతురు ప్రియుడుతో కలిసి హత్య చేసినట్లు తెలిపారు. చిన్న కూతురు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం తమకు తెలిసినట్లు తెలిపారు.

# ఈనాడు రిపోర్టర్ మృతి

- ప్రముఖుల సంతాపం

**టి మీడియా.జూన్ 24 ,వరంగల్ బ్యూరో :**



'ఈనాడు' రిపోర్టర్ జీడిపల్లి దత్తురెడ్డి (37) గుండెపోటుతో మృతి చెందారు. సోమ వారం రాత్రి ఇంట్లో ఉండగా తీవ్ర గుండెనొప్పి రావడం తో కుటుంబ సభ్యులు, స్థానికులు 108 వాహనంలో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దత్తురెడ్డి కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని మద్దెలచెరువు గ్రామంలో జన్మించారు. ఆయన 2015లో 'ఈనాడు'లో చేరారు. హైదరాబాద్, నల్గొండలలో పని చేసిన ఆయన, గతేడాది సెప్టెంబరులో వరంగల్‌కు బదిలీ అయ్యారు. వివిధ అంశాలపై అనేక పరిశోధన కథనాలు రాశారు. ఆయనకు భార్య ప్రియాంక, ఆరేళ్ల కుమారుడు శ్రేయాన్స్ ఉన్నారు. దత్తు రెడ్డి మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, పలు రంగాల ప్రముఖులు సంతాపం తెలిపారు. ఎంతో భవిష్యత్తు ఉన్న దత్తురెడ్డి గుండెపోటుతో చిన్న వయసులోనే మరణించడం అత్యంత బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్? రెడ్డి తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.



## మొక్కలు నాటేందుకు కార్యాచరణ

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, జూన్ 24, వనపర్తి బ్యూరో :**
రెవెన్యూ సదస్సు సందర్భంగా వనపర్తి జిల్లాలో 8059 దరఖాస్తులు వచ్చాయి. క్షయ వ్యాధిని పారద్రోలెందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. ఈ సంవత్సరం వనమహోత్సవం సందర్భంగా 21 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణప్రణాళిక సిద్ధం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. భూ భారతి చట్టం అమలులో భాగంగ వనపర్తి జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యాప్తంగా 8059 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వాటిలో ఇప్పటికే ఆరు వేలకు పైగా దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ఉదయం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్లు, ఎరువుల నిల్వలు, ఆయిల్ పామ్ సాగు, భూ భారతి, సీజనల్ వ్యాధుల నిర్మూలన పై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ వివరిస్తూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడమే కాకుండా నోటీస్లు జారీ చేసి దరఖాస్తులు పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సమస్యాత్మక ప్రజలను గుర్తించి వారికి తేమడ పరీక్షలు నిర్వహించడం, మొబైల్ ఎక్సరే మిషన్ కొని ఎక్సరే లు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు గుర్తించిన 567 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు క్రమం తప్పకుండా వైద్యం, మందులు ఇవ్వడమే కాకుండా వారికి అంత్యోదయ కార్డులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్.బి.ఎస్. కె ద్వారా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వర్కర్లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. టి.పి.టి పరీక్షలు సైతం చేయిస్తున్నట్లు తెలియజేశారు. వన మహోత్సవంలో భాగంగా ఈ సంవత్సరము వనపర్తి జిల్లాలో 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. సైట్ గుర్తింపు, గుంతలు తవ్వించే కార్యక్రమం నడుస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలలో విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, తరచుగా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందా నాయక్, ఉమాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్సీ

**టీ మీడియా, జూన్ 24,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.




## ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించిన మున్సిపల్ కమీషనర్

**టీ మీడియా, జూన్ 24,మేడ్చల్:**
దుందిగల్ మున్సిపాలిటీ, మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్, ఎన్. వేంకటేశ్వర నాయక్ ప్రారంబించినారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా మహిళ సంఘాలసభ్యులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి మహిళ సంఘాల వారు తయారు చేసి తినుబండరాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ సహకారంతో వ్యాపా రాలలో సైతం రాణిస్తూ మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాల న్నారు. ప్రభుత్వం మహిళ సంఘాలకు అనేక విధాలుగా కృషి చేస్తుం దన్నారు. కావున మహిళలు ఇంటి పనులతోనే కాకుండా ఉద్యోగ, ఉపాధి మార్గాలను ఎంచుకుని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ పి ఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ , క్రైమ్ సీఐ సతీష్ , మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య, మెప్మా సివో మంజుల, ఆర్ పి లు శాంత, రాణి, మల్లేశ్వరి, అరుణ, నాగమణి, అది లక్ష్మి, మెప్మా సం ఘాల సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ

**టీ మీడియా, జూన్ 24, వనపర్తి బ్యూరో :**
భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి పిలుపు మేరకు వనపర్తి జిల్లా కేంద్రం కమాన్ చౌరస్తాలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్కల పంపిణీ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కార్యక్రమంలో భాగంగా 550 మొక్కలను కమాన్ చౌరస్తాలో మహిళలను ఆహ్వానించి మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని మొక్కలు తీసుకున్న ప్రతి ఒక్క మహిళ కూడా తమ ఇంటి ముందు వారి అమ్మకు ప్రేమకు గుర్తుగా మొక్కలు నాటి ఆ మొక్క పెరిగి పెద్దయ్యే వరకు మన ఇంట్లో చిన్న పిల్లలను సంరక్షించిన మాదిరిగానే సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం,మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. అలివేలమ్మ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ, కార్యక్రమ జిల్లా కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ రామన్న, గారి వెంకటేశ్వర్ రెడ్డి, వారణాసి కల్పన, గజరాజుల తిరుమలేష్, కాటమోని కృష్ణ గౌడ్, కార్యక్రమ కో కన్వీనర్ కొమ్ము శ్రీనివాసులు,రాజశేఖర్ గౌడ్,మండల రాఘవేందర్, ఎద్దుల రాజు,రాయన్న విజయ్, గోవిందు, బిస్తి శివ, కూన శ్రీకాంత్,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# 2 సూదులు, 3 మాత్రలు

- ఎంపీల వైద్యంతో గాల్లో ప్రాణాలు



**టి మీడియా.జూన్ 24 ,హైదరాబాద్బ్యూరో:**

8,26,28, 36 ఈ అంకెలు ఏదో కళాశాలకు చెందిన ర్యాంకులు అనుకుంటే పొరపాటే. రాష్ట్రంలో ఎంపీ (మెడికల్ ప్రాక్టిషనర్) ల నిర్లక్ష్యంతో మృతి చెందిన వ్యక్తుల వయసు ఇది. వచ్చీరాని వైద్యంతో, తెలిసీ తెలియని చికిత్సలతో కలకాలం నిలవాల్సిన ప్రాణాలు వారి పనులతో మధ్యలోనే గాల్లో కలిసిపోతున్నాయి. అన్ని వ్యాధులకు ఒకే మందు అన్నట్లు వచ్చిన ప్రతి బాధితుడికి ఓ రెండు రకాల సూది మందులు, ఎర్ర, పచ్చ, తెల్లది అంటూ మరో మూడు మాత్రలు ఇచ్చేస్తుంటారు. ఇక్కడి వరకూ బాగున్నా వీరి నిర్లక్ష్యంతో బాధితులు ప్రాణాలనే కోల్పోతున్నారు. తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ఆ ఆర్?ఎంపీలు మాత్రం తీరు మార్చుకోవడం లేదు. తక్కువ ఖర్చులో ఇంటికి సమీపంలో వైద్యసేవలు అందుతాయనే భావనతో ఏ వ్యాధికైనా ఆర్?ఎంపీలనే సంప్రదిస్తుండటం చివరకు ప్రాణాల మీదకు తెచ్చుకోవడం పరిపాటిగా మారిపోయింది.అర్హత లేని వైద్యం అందిస్తూ ఇష్టారీతిన యాంటీబయోటిక్స్?, నొప్పుల మాత్రలు, అడ్డగోలుగా సూది మందులు అందిస్తున్న ఆర్?ఎంపీపై రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 500పైగా కేసులు నమోదైనట్లు తెలంగాణ మెడికల్? కౌన్సిల్? చెబుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్? జిల్లాలో ఇలాంటి కేసులు 80 నమోదు అయ్యాయి. ఓవైపు చర్యలు తీసుకుంటున్నా ఎలాంటి మార్పు అనేది కనిపించడం లేదు. ఆ ఆర్?ఎంపీ కేంద్రంపై కేసు నమోదైనా పేరును మార్చి మళ్లీ మరో పేరుతో కేంద్రాన్ని ఏర్పాటు చేసి కొనసాగిస్తున్నారు. ఇలా గుట్టుగా పాతపద్ధతినే పాటిస్తూ బాధితుల ప్రాణాలను గాల్లో కలిపేస్తున్నారు. వారి పరిధిని దాటి వైద్యం అందించడంతో పాటు శస్త్రచికిత్సలు సైతం చేసేస్తున్నారు.ప్రజాప్రతినిధుల ఒత్తిడి : ఆర్?ఎంపీలపై చర్యలు చేపట్టేందుకు ఆరోగ్యశాఖ, టీజీఎంసీ ప్రయత్నిస్తున్నాయి. తనిఖీలు చేపడుతూ కేసులు సైతం నమోదు చేస్తున్నాయి. కానీ ప్రజాప్రతినిధుల ఒత్తిడితో వెనుకంజ వేయాల్సి వస్తుందని తెలిపారు. పూర్తిస్థాయిలో నిలువరించలేకపోతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కుమురం భీం ఆసిఫాబాద్? జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అందుబాటులో మందులు ఉంచిన ముగ్గురు ?ఎంపీలపై చర్యలకు ఆదేశాలిచ్చింది. కానీ ప్రజాప్రతినిధుల ఒత్తిడితో ఇప్పటికీ వారిపై కేసులు నమోదు కూడా చేయలేదు.

**ఆర్ఎంపీల ఘటనలు ఇవే**

నస్పూర్? మండలంలో ఓ యువతి తీవ్ర జ్వరంలో బాధపడుతూ సమీపంలోని ఓ ఆర్?ఎంపీని సంప్రదించింది. సూది మందు ఇవ్వడంతో అది వికటించింది. స్థానిక ప్రైవేటు ఆసుపత్రి, అక్కడి నుంచి హైదరాబాద్?కు తరలించారు. అయినాసరే ప్రాణాలు దక్కలేదు. ?ఎంపీ నిర్లక్ష్యంతో నూరేళ్ల జీవితం 28 ఏళ్లకే అర్ధాంతరంగా ముగిసిపోయింది.నెన్నెల మండలానికి చెందిన లింగంపెల్లి శ్రీనివాస్? శనివారం అనారోగ్య సమస్యతో కుమురం భీం జిల్లా దహెగాం మండలం గెర్రె గ్రామంలోని ఆర్?ఎంపీని సంప్రదించాడు. తెలిసి, తెలియని చికిత్స చేసిన అపస్మారక స్థితికి తీసుకొచ్చాడు. ఇతర ప్రాంతానికి తరలించి ప్రాణాలు కాపాడుకుందామని కుటుంబ సభ్యులు ప్రయత్నించినా లాభం లేదు. 36 ఏళ్లకే నూరేళ్లు నిండాయని, తమకు న్యాయం చేయాలని ఆదివారం ఆయన బంధువులు బెల్లంపల్లి ఆసుపత్రి ముందు ఉన్న జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు.మండలానికి చెందిన ఓ పాతికేళ్ల యువకుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఓ ఆసుపత్రిలోని వైద్యుడు సూచించిన సూది మందును దగ్గరలోని ఆర్?ఎంపీ ఇవ్వగా అతడికి ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. రెండు, మూడు కార్పొరేట్? స్థాయి ఆసుపత్రులకు వెళ్లినా ఉపయోగం అనేది లేకుండా పోయింది. ఇంటికి భరోసా ఇస్తాడనుకునే కుమారుడు ఇలా మృతి చెందడంతో తల్లిదండ్రులకు బాధనే మిగిల్చాడు.మరోవైపు చెన్నూరు మండలానికి చెందిన పదేళ్ల చిన్నారి కడుపునొప్పితో బాధపడటంతో ఆర్?ఎంపీ దగ్గరికి తీసుకెళ్లగా, సూదిమందు ఇవ్వడంతో తీవ్ర అస్వస్థతు గురైంది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించే లోపే ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది.

# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా




**టీ మీడియా,జూన్ 24, గోదావరిఖని :**

గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని, ఒక మంచి ఉదేశ్యంతో మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అందులో బాగంగా మంగళవారం జైపూర్ మండలంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిదిగా పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు.మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు.యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూన్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన,సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు,గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు.అనంతరం మేము డ్రగ్స్ తీసుకొము, బంధుమిత్రులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్,నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,జైపూర్ ఎస్ ఐ శ్రీధర్,భీమారం ఎస్ఐ శ్వేతా,శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్,సిసి హరీష్, కస్తూర్బా ప్రిన్సిపాల్ ఫణి బాల,సాంఘిక సంక్షేమ ప్రిన్సిపాల్ కోలా నాగేశ్వరరావు,సాంఘిక సంక్షేమ కోటపల్లి ప్రిన్సిపాల్ బి.రమేష్ బాబు,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు,నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వడానికి ఈ కవాతు

**టీ మీడియా, జూన్ 24, ఆత్మకూర్ :**

ఆత్మకూరు అమరచింత పట్టణలలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సుమారు 40 మంది సిబ్బంది, ఆత్మకూరు సిఐ శివకుమార్ ఎస్ఐ నరేందర్, సిబ్బంది ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన వీధుల గుండా బీసీ కాలనీ, చిన్న మజీద్, ఓల్డ్ కరెంట్ ఆఫీస్, గాంధీ చౌరస్తా, వడ్డెర గల్లి, ఎస్సీ కాలనీ వంటి సమస్య ఆత్మక ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలలో ఆత్మస్థైర్యం నింపుటకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు హక్కును వినియోగించు కొనుటకు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున గట్టి బందోబస్తు చర్యలు తీసుకోబడతాయని సందేశం ఇవ్వడం జరిగింది. ఎవరైనా సంఘ విద్రోహ శక్తులు ఇట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో అల్లర్లు లేదా గొడవలు సృష్టించుటకు పాల్పడినట్లయితే అట్టి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయి. మీడియా సమావేశంలో ఆత్మకూరు సిఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ ఆత్మకూరు పట్టణ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు

## తడి , పొడి చెత్త సేకరణ ,వ్యర్థాల నిర్వహణ

**టీ మీడియా ,జూన్ 24 , ఆత్మకూర్ :**




వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో నూరు రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్ట్రామ్ వాటర్.డ్రెయిన్ క్లీనింగ్, రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలు బ్లీచింగ్ పౌడర్ చల్లడం, వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు చెప్పడం 9వ వార్డులో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చికెనే శశిధర్, మున్సిపల్ సిబ్బంది, అధికారులు, మెప్మా, ఆర్ పి లు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి వినియోగించుకోవాలి

- కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 24,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ ఉపాధ్యక్షులు దొడ్ల నాగేశ్వర్ రెడ్డి కుమార్తె అనూషకి రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి , రాజు చారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, గఫ్ఫార్, అజయ్, ప్రశాంత్ రెడ్డి, సోము, అది రెడ్డి పాల్గొన్నారు.

## చిల్డ్రన్ హోమ్ 20వ వార్షికోత్సవ కార్యక్రమం

**టీ మీడియా, జూన్ 24,మేడ్చల్:**




కుత్బుల్లాపూర్ నియోజకవర్గయం 130డివిజన్ సుభాష్ నగర్ లో కృప చిల్డ్రన్ హోమ్ వార్షికోత్సవలు సందర్భంగా ఫౌండర్, చైర్మన్ పద్మ ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి, తులసి,మణి,వి 9 శ్రీధర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,నర్సింహారెడ్డి, రాజుచారి, రాహుల్, బాలాజీ, జగదీష్,కొమరయ్య, శైలజ,వనిత, మురళి, రాధాకృష్ణ, సతీష్, రమేష్, సాయి, వి 9 మురళి, కథాల్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆశీస్సులు

**టీ మీడియా, జూన్ 24,మేడ్చల్:**



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్వి నాయకులు మన్నె గణేష్ తన పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ మరింత అభివృద్ధి చెందాలని మన్నె గుణేష్ ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదిరెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, యూసుఫ్ భాయ్, ప్రభాకర్, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసా పైకం బకాయిల కింద జమ

- పెట్టుబడుల కాలంలో మ వద్దు :సీపీఐ(ఎం)



**టీ మీడియా, జూన్ 24, సింగరేణి (కారేపల్లి) :**

రైతు పెట్టుబడికి రాష్ట్రం ప్రభుత్వం ఎకరాకు రూ.6వేలు రైతు ఖాతలో జమ చేస్తే వాటిని బ్యాంకర్లు బకాయిల క్రింద జమ చేసుకుంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుభరోసా పైకాన్ని రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కారేపల్లి ఎస్బీఐ మేనేజర్ కళ్యాణికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా విడుదల చేయటంతో రైతులు పెట్టుబడికి అసరాగా ఉంటుందని బ్యాంకులకు వెళ్లగా బ్యాంకర్లు రుణాలు రెన్యూవల్చేసుకోలేదని డబ్బులు ఇవ్వకుండా వెనుకకు పంపుతున్నారన్నారు. రైతు భరోసాతో పాటు పెన్షన్ పైకం, ఉపాధీ కూలీ పైకం, పంట నష్టపరిహార పైకాలు రైతులకు ఇవ్వకుండా బ్యాంకర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రైతులు గతంలో మ్యాన్యువల్ పహాణీపై రుణాలు తీసుకున్నారని ప్రస్తుతం అవి చెల్లక తప్పని సరిగా భూమి పాస్ పుస్తకాలుంటేనే రెన్యూవల్ చేస్తుండటంతో పేదల రుణాలు రెన్యూవల్కు నోచుకోవటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికి రుణమాఫీ చేస్తామని తెల్పటంతో రైతులు రుణాలు రెన్యూవల్ చేయలేదని మాఫీ సగంలోనే ఆపి వేయటంతో రుణాలు గడువుతీరిన బకాయిలుగా మారాయన్నారు. రుణమాఫీ కాక రుణాలు రెన్యూవల్ కాక వచ్చిన రైతు భరోసా పైకం చేతికి అందక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా, పెన్షన్ పైకాలను హోల్డ్ నుండి తీసివేసి లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు తలారి దేవప్రకాష్, వజ్జా రామారావు, ముండ్ల ఏకాంబరం, కల్తి భద్రయ్య, పాపినేని నాగేశ్వరరావు, సైదులు, సీతారాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## జూరాల ప్రాజెక్టు భారీ వరద నీరు

**టీ మీడియా, జూన్ 24, ఆత్మకూరు :**

వనపర్తి జిల్లా జూరాల ప్రాజెక్ట్ కు భారీగా కొనసాగుతున్న వరద కొనసాగుతున్నది. జూరాల ప్రాజెక్టు ఏడు గేట్లు ఎత్తివేసారు. 7 గేట్లు తెరిచిన వెంటనే కృష్ణానది నీరు శ్రీశైలం వైపు పరుగులు తీశాయి. జూరాల ప్రాజెక్టు పైనుండి ఇన్ ఫ్లో 46,000 క్యూసెక్కులు ఔట్ ఫ్లో : 64,436 క్యూసెక్కులుపూర్తిస్థాయి నీటి సామర్థ్యం: 318.516 మీటర్లు,ప్రస్తుత నీటి సామర్థ్యం: 317.500 మీటర్లు ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో 7570 టీఎంసీ నీరు ఉన్నది. ఎగువ, జూరాల జల విద్యుత్ కేంద్రాలలో 5 యూనిట్లలో ఉత్పత్తి అవుతుంది, దిగువ జూరాల జల ఉత్పత్తి 6 జరుగుతున్నాయి.

## పోలె శ్రీకాంత్ని పరామర్శించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**టీ మీడియా, జూన్ 24 ,మేడ్చల్:**



సుభాష్ నగర్ డివిజన్130 బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ ఇటీవల మోకాలి గాయంతోచికిత్స చేసుకొన్న సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు హేమలత సురేష్ రెడ్డి కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, విజయ రామ్ రెడ్డి, నియోజకవర్గ యూత్ బీఆర్ఎస్ అధ్యక్షులు సోమేష్ యాదవ్, స్థానిక నాయకులు చంద్రశేఖర్, గంగ, లక్ష్మీ, పద్మ, అడప శేషు, వెంకటేశ్వరరావు, వాజిద్ భాయ్, ప్రకాష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన నగర పాలక సంస్థ

- డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి

**టీ మీడియా,జూన్ 24, గోదావరిఖని :**




పరిసరాల పరిశుభ్రతకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం మెప్మా ఆద్వర్యంలో ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ,మేడిపల్లి సెంటర్ లలో సామాజిక,ప్రజా మరుగుదొడ్లు పరిశీలించి, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, పరిశుభ్రం చేయడంతో పాటు శ్రీ జ్యోతి ,శ్రీ సరస్వతి,వెన్నెల మహిళా సమాఖ్య లు,రామగుండం పట్టణ సమాఖ్య సమావేశాలు నిర్వహించారు.ఈ సంధర్భంగా అన్నపూర్ణ కాలనీ అంబేద్కర్ కమ్యూనిటి హాల్,ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ లోని మహిళా భవన్ లో నిర్వహించిన వేర్వేరు సమావేశాల్లో డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా చేపడుతున్న కార్యకలాపాలను వివరించారు.తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి అందించడం,ప్లాస్టిక్ నిషేధం,కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,దోమల నిర్మూలనకు చేపట్టవలసిన చర్యలు తదితర అంశాలను వివరించారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని వారిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ ,మెప్మా టి ఎంసి మౌనిక,సిఓ శ్వేత, ఆర్పిలు,ఓబిలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థలకు వ్యతిరేక అవగాహన సదస్సు

**టీ మీడియా ,జూన్ 24, కొణిజర్ల :**



స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి మత్తు పదార్థ వ్యతిరేక షార్ట్ ఫిలిం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో విజయ కళాశాల విద్యార్థుల విజయం సాధించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఖమ్మం నార్కోటిక్ విభాగం నుండి డి.ఎస్.పి సిహెచ్. శ్రీధర్ మరియు సీఐ విజయ్ రామ్ కుమార్ హాజరయ్యారు. డీఎస్పీ సిహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం మన జీవితాలను ఎలా ప్రభావితం చేస్తుందో విద్యార్థులకు తెలియజేశారు. మరియు సీఐ విజయ్ రామ్ కుమార్ మాట్లాడుతూ మన సమాజాన్ని మత్తు మందుల నుండి విముక్తి చేయడానికి మనందరం కలిసి ముందుకు సాగుదాం అన్నారు. జిల్లా స్థాయిలో యాంటీ డ్రగ్ విభాగం నిర్వహించిన మత్తు పదార్థ వ్యతిరేక అవగాహన షార్ట్ ఫిలిం మరియు వ్యాసరచన పోటీలో విజయం సాధించిన విజయ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సంతోష్, తేజస్ గ్రూప్ కు,నేహా మరియు నాల్గవ సంవత్సరం విద్యార్థిని గాయత్రి లకు ప్రశంసా పత్రాలు మరియు బంగారు పతకాలు అందజేశారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ పి.ఉషా కిరణ్ కుమార్ మరియు వైస్ చైర్ పర్సన్ పి.విజయలక్ష్మి అభినందించారు.జూన్ 26న జరగబోయే అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన సదస్సులో తెలంగాణ 31 జిల్లాల నుంచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతికి ఎంపిక చేస్తారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయేషా తరణం, కళాశాల డీన్ డాక్టర్ డి. శ్రీనివాస్, అడ్మిన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ ఫరీద్ బాబా మరియు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పై సమావేశం

**టీ మీడియా,జూన్ 24, పెద్దపల్లిబ్యూరో :**



సమీకృత జిల్లా కార్యాలాయాల సముదాయం లోని, సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని గ్రామీణ ప్రథమ చికిత్స ఆర్ ఎం పి,కేంద్ర నిర్వాహకులకు సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా సమావేశం నిర్వహించడం జరిగింది.అని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.జి.అన్నా ప్రసన్న కుమారి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక చికిత్స అందించడం ఒక సేవ లాంటిది అని,అయితే స్థాయికి మించి చికిత్సలు చేయవద్దు అని అన్నారు. ఇంజక్షన్,ఐ.వి.ఫ్లూయిడ్స్ పెట్టవద్దు అని,టైఫాయిడ్, జాండిస్,డయేరియా, డెంగ్యూ జ్వరం కేసులను గుర్తిస్తే వైద్య శాఖ కు తెలియ జేయాలి అని అన్నారు.వాటి నివారణ చర్యలు వెంటనే తీసుకుంటామని అన్నారు. ఈ కేసులను ఆ ఏరియాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు పంపాలి,వారికి చికిత్స అందించి అవసరమైన వారిని అన్ని వసతులు కలిగిన జనరల్ ఆసుపత్రి, రామగుండం కు పంపిస్తాం అని అన్నారు.ఉచితంగా వైద్యం పొందవచ్చు అని ఇచ్చట ప్లేట్ లెట్స్ సెపరేటు చేసే యంత్రాలు,రక్తనిది కేంద్రం,స్పెషలిస్ట్ డాక్టర్ లు అందుబాటులో ఉన్నారు అని అన్నారు.గర్భ స్రావం కొరకు ఆర్.యం.పి లు టాబ్లెట్స్ ఎవరికి ఇవ్వవద్దు, ఈ మందులు గైనకాలజిస్ట్ పర్యవేక్షణలోనే ఈ మందులు వాడాలి,అపుడే సురక్షితం అని అన్నారు. లేకుంటే రక్త స్రావం జరిగి, ప్రాణాపాయం జరగవచ్చును అని అన్నారు.అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాలు, సుల్తానాబాద్,మంథని, జిల్లా ఆసుపత్రి,పెద్దపల్లి, జనరల్ ఆసుపత్రి,రామగుండం లలో 12 వారాల వరకు గర్భ స్రావాలు ఉచితంగా చేస్తారని అని అన్నారు.చిన్న పిల్లలకు ఎటువంటి చికిత్స చేయకూడదు నీళ్ళ విరేచనాలు అయినప్పుడు ఓ.ఆర్.యస్ త్రాగించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా పిడియాట్రిక్ డాక్టర్ దగ్గరకు పంపాలి అని అన్నారు.బయో వ్యర్థాలను మున్సిపాలిటి లేదా గ్రామ పంచాయతి సిబ్బింది తీసుకెళ్ళే చెత్తలో వేయకూడదు అని అన్నారు.

## మత్తుపదార్థాల నియంత్రణ కోసం అవగాహన సదస్సు

-ఎస్సై రాజశేఖర్



**టీ మీడియా, జూన్ 24, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని తవక్కల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ కోసం విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి వారి విద్యార్థి దశనుండే మత్తుపదార్థాల వలన ఏర్పడే దుష్ఫలితాల కోసం తెలుసుకోవాలనీ,వాటి బారినపడిన వారికీ మత్తుపదార్థాల వలన కలిగే నష్టాల గురించి వివరించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో, తమ పిల్లలు గంజాయి,డ్రగ్స్, మత్తుపదార్థాల బారినపడకుండా తల్లితండ్రులు వారి పిల్లలపట్ల తీసుకోవలిసిన జాగ్రత్తలు ,చర్యల గురించి ముఖ్యంగా యువత చెడు వ్యసనాలతో పెడదారి పట్టకుండా స్వీయనియంత్రణ ఎలా కలిగి ఉండాలనే అంశాల మీద ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తవక్కల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ రెండవ ఎస్సై లలిత,ఏఎస్సై వెంకన్న ,హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, బ్లూ కోల్ట్ సిబ్బంది సురేష్,సునీల్ తవక్కల్ పాఠశాల యాజమాన్యం,విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డుకు కోటి మంజూరు చేసినమంత్రి

**టీ మీడియా, జూన్ 24, ఆత్మకూరు** :వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ లో 10 వార్డ్ లకు గాను. ఒక్కొక్క వార్డ్ కు 1 కోటి రూపాయల చొప్పున డ్రైనేజ్ , సిసి రోడ్లు లకు మంజూరు చేశారని కాంగ్రెస్ నాయకులు పలు వార్డులలో పర్యటించారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా 8 వార్డ్ లో పర్యటించారు. ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఆర్ పరమేష్ గారు టౌన్ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాసులు మాజీ మండల అధ్యక్షుడు ఎండి రహిమతుల్లా, తులసి రాజు, బండారి దామోదర్ ఎండి అజ్మతుల్లా గడ్డమీది అశోక్,కే మహేష్ కుమార్, వెంకట నరసింహ రావు , సాయి వెంకట రాఘవ, బి యాదగిరి శెట్టి, బాలగౌడ్ చిన్న నరసింహ, ఆర్మీ శివ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

